# పెన్ పవర్
## తెలంగాణ రౌండప్

సోమవారం | 20 అక్టోబర్ 2025 | పేజీలు 8


## దీపావళి శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి..



హైదరాబాద్ పెన్ పవర్:చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే ఈ వెలుగుల పండుగను రాష్ట్రంలోని ప్రజలందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు రేవంత్. దీపాల కాంతులతో ప్రతి ఇంటా సుఖ సంతోషాలు వెల్లివిరియాలని కోరుకున్నారు .హైదరాబాద్: దేశవ్యాప్తంగా దీపావళి సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. రెండేళ్ల ప్రజా పాలనలో ప్రజల జీవితాల్లో


-2 లో

# వెలుగుల వేడుక

- దీప కాంతి.. పటాకుల మోత
- నేడే దీపావళి పండుగ
- వైభవంగా జరుపుకునేందుకు సిద్ధమైన ప్రజలు

దీపావళి అంటే దీపాల వరుస.. కష్టాల చీకట్లను తొలగించి సుఖ సంతోషాలను కలిగించే పండుగ. హిందువుల ముఖ్యమైన దీపావళి ఒకటి. శ్రీకృష్ణుడు ప్రజలను హింసించే నరకాసురుని సంహరించి ఆనంద దీపాలను వెలిగించిన రోజున ప్రజలు దీపావళి వేడుకలు జరుపుకుంటున్నారు. ఈరోజు వ్యాపార సముదాయాల వద్ద లక్ష్మీదేవికి పూజలు నిర్వహించడం అనవాయితీ. చిన్నాపెద్దా తేడా లేకుండా ప్రతీ ఒక్కరూ ఆనందోత్సాహాల నడుమ పండుగ జరుపుకుంటారు. చీకటి పడగానే మహిళలు దీపాలు వెలిగిస్తే పిల్లలు, యువత పటాకులు కాల్చి ఆనందిస్తారు. హైదరాబాద్ పెన్ పవర్:

-3లో



## ‘జూబ్లీహిల్స్’లో ఓట్లు చీల్చేందుకే బీఆర్ఎస్ ఈ ఎత్తుగడ వేసింది



- మరింత వేడెక్కిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వాతావరణం
- బీజేపీ-బీఆర్ఎస్ కుమ్మక్కయ్యాయంటూ రేవంత్ రెడ్డి విమర్శలు
- లోక్‌సభ ఎన్నికల్లోనూ ఇదే వ్యూహం అమలు చేశారన్న సీఎం

-3 లో

## సర్దార్ పటేల్ 150వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి



హైదరాబాద్ పెన్ పవర్: ‘ఉక్కు మనిషి’ సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న ‘ఏక్ భారత్ ఆత్మనిర్భర్ భారత్’ కార్యక్రమాన్ని రాష్ట్రంలో విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులను భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు కోరారు. ఆదివారం భాజపా రాష్ట్ర కార్యాలయంలో సర్దార్ వల్లభ్‌భాయ్‌పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని పార్టీ చేపట్టాల్సిన కార్యక్రమాలపై పదాధికారులు, పార్టీ శ్రేణులతో ఆయన వర్క్‌షాప్ నిర్వహించి, సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ‘పటేల్ 150వ జయంతి కార్యక్రమం సందర్భంగా అక్టోబరు 31న అధికారులు, ప్రజల భాగస్వామ్యంతో దేశవ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు జరుగనున్నాయి. సెప్టెంబరు 17ను విమోచన


-2 లో

# ముగ్గురు ఎమ్మార్వోల బదిలీపై..! ఆకుల సతీష్ హర్షం..!



ఆకుల సతీష్.. బీజేపీ నిజాంపేట్ కార్పొరేషన్ మాజీ అధ్యక్షుడు, సామాజిక వేత్త..

- బదిలీ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్న సతీష్..
- బదిలీపై వెళ్తున్న అధికారులపై విచారణ జరిపించాలని డిమాండ్..
- జిల్లా కలెక్టర్‌ను కలిసి పలు అంశాలపై నివేదిక ఇస్తామని ప్రకటన..



PROCEEDINGS OF THE COLLECTOR AND DISTRICT MAGISTRATE,
MEDCHAL-MALKAJGIRI DISTRICT

PRESENT: SRI. MIKKILINENI MANU CHOUDARY, IAS

Procgs.No. A1/12-9/2016. Dated: 18.10.2025

Sub: Public Servants - Medchal-Malkajgiri District - Certain deputations of Tahsildars - Orders - Issued.

Read:- Arising.

***

ORDER:

The following deputation of Tahsildar is hereby ordered with immediate effect on administrative grounds:-

| Sl. No | Name of the Tahsildar | Present Working | To work on deputation basis at |
|---|---|---|---|
| 1 | S.A. Matheen | Tahsildar, GM-Dundigal | Deputed as Superintendent to O/o Collectorate, H-Section |

The above individual is hereby directed to comply the order strictly duly taking over the charge of the above post immediately and report compliance.

Any deviation in the matter will be viewed seriously and action shall be taken as per the CCA Rules.

District Collector,
Medchal-Malkajgiri District.

To
The Individual.
Copy submitted to the CCLA, TS, Hyderabad for favour of kind information.
Copy to the District Treasury Officer, Medchal-Malkajgiri District for information and necessary action.
Copy to the Collector Table / AC Table / DRO Table.
Copy to the Stock File.

దుండిగల్ తహశీల్దార్ మతీన్ బదిలీపై ఆర్డర్..

అదేవిధంగా, కుత్బుల్లాపూర్, గాజులరామారం జిహెచ్ఎంసి సర్కిల్-25 -26 పరిధిలోని ఇద్దరు డిప్యూటీ కమిషనర్లు దాదాపు మూడు సంవత్సరాలుగా ఒకే చోట విధుల్లో కొనసాగుతుండడమే కాకుండా..! వారిపై పలు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నారని ఆకుల సతీష్ ఆరోపించారు.. వారిని కూడా

**మున్సిపల్ అండ్ జీహెచ్ఎంసి కమిషనర్ల బదిలీకి డిమాండ్..**

తక్షణం బదిలీ చేయాలని డిమాండ్ చేశారు.. అదేవిధంగా దుండిగల్ మున్సిపల్ మరియు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్లు పరిపాలనలో విఫలమయ్యారని, ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్నారని సతీష్ ఆరోపించారు.. వారిని కూడా బదిలీ చేయాలని సతీష్ డిమాండ్ చేశారు.. ప్రజా సంక్షేమం పట్ల నిబద్ధత కలిగిన అధికారులను నియమించాలని ఆకుల సతీష్ టీమ్ కోరారు..స్థానిక ప్రజలతో ఆకుల సతీష్ టీమ్ త్వరలో జిల్లా కలెక్టర్‌ను కలసి, విస్తృతమైన నివేదిక సమర్పించనున్నట్లు సతీష్ పేర్కొన్నారు..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, అక్టోబర్ 19:కుత్బుల్లాపూర్ అసెంబ్లీ పరిధిలో ఇటీవల ముగ్గురు ఎమ్మార్వోలను బదిలీ చేయడం పట్ల ఆకుల సతీష్ టీం హర్షం వ్యక్తం చేసింది. జిల్లా కలెక్టర్ తీసుకున్న ఈ నిర్ణయం సమయోచితమని, ఈ బదిలీ ద్వారా స్థానిక ప్రజల ఆందోళనలకు కొంత ఉపశమనం లభిస్తుందని సతీష్ పేర్కొన్నారు.. ఆకుల సతీష్ మాట్లాడుతూ, "గత కొన్నేళ్లుగా కుత్బుల్లాపూర్, దుండిగల్, బాచుపల్లి మండలాల్లో, ప్రభుత్వ భూముల పరిరక్షణపై, ఎమ్మార్వోల నిర్లక్ష్యం, పలుమార్లు ఫిర్యాదులు, ధర్నాలు చేసినప్పటికీ..! ఎటువంటి చర్యలు తీసుకోలేదు.. చివరికి ప్రజల ఒత్తిడితో, అధికారులను బదిలీ చేయడం సంతోషకరం అన్నారు..

అయితే పాత ఎమ్మార్వోల్లో ముఖ్యంగా దుండిగల్ ఎంఆర్ఓ మతిన్‌పై అనేక అవకతవకలు, ఆరోపణలు ఉన్నందున, ఆయనపై పూర్తి స్థాయి విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కి విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు.. మతీన్‌పై పలు భూ సంబంధిత ఫిర్యాదులు, ఫైల్‌ల లావాదేవీలలో ఆలస్యం, ప్రజలతో అనుచిత ప్రవర్తన వంటి అంశాలు స్థానికుల నుండి వచ్చినట్లు తెలిపారు.. ప్రజల నమ్మకం దెబ్బతినకుండా ఉండాలంటే బాధ్యులపై కఠిన చర్యలు అవసరమని ఆకుల సతీష్ పేర్కొన్నారు..

## సర్దార్ పటేల్ 150వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి

- మొదటి పేజి తరువాయి

దినోత్సవంగా తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా జరపకపోయినా, మోదీ ప్రభుత్వం, భాజపా ఆధ్వర్యంలో అధికారికంగా చేస్తోంది. కేంద్ర హోం మంత్రి అమిత్ షా నాయకత్వంలో నక్సలిజాన్ని దేశంలో దాదాపు నిర్మూలించారు. తెలంగాణలో కొంతమంది రాజకీయ నాయకులకు మావోయిస్టులతో ఇంకా సంబంధాలు కొనసాగుతున్నాయని ఇటీవలే లొంగిపోయిన వారు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే దానిపై విచారణ చేసి ప్రజలకు వాస్తవాలను వెల్లడించాలి. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసింది. 42 శాతం రిజర్వేషన్ల అమలుపై వారే తప్పు చేసినా, ఇప్పుడు ఆ బాధ్యతను ప్రజలపై మోపే ప్రయత్నం చేస్తోంది' అని రామచందర్‌రావు పేర్కొన్నారు.

## దీపావళి శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి..

- మొదటి పేజి తరువాయి

చీకట్లు తొలగిపోయాయని, అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కొత్త వెలుగులు తీసుకువచ్చిందని సీఎం రేవంత్ పేర్కొన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే ఈ వెలుగుల పండుగను రాష్ట్రంలోని ప్రజలందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు రేవంత్. దీపాల కాంతులతో ప్రతి ఇంటా సుఖ సంతోషాలు వెల్లివిరియాలని ముఖ్యమంత్రి రేవంత్ కోరుకున్నారు. పర్యావరణానికి హాని కలిగించకుండా చిన్నాపెద్ద ప్రతిఒక్కరూ ఆనందంగా దీపావళి జరుపుకోవాలని, ప్రమాదాలకు తావు లేకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. కాగా, తెలుగు రాష్ట్రాల్లో దీపావళి సంబరాలు మార్మోగిపోతున్నాయి. టపాసులు, పూజా సామగ్రి కొనుగోళ్లతో మార్కెట్లు కిక్కిరిపోతున్నాయి.

# వెలుగుల వేడుక

**జ్ఞానానంద కాంతులు**

దీపావళి పండుగకు ఎన్నో ప్రత్యేకతలున్నాయి. ఆశ్వయుజ బహుళ త్రయోదశి నుంచి కార్తిక శుద్ధ విదియ వరకూ పర్వకాలంగా పరిగణిస్తారు. తమ పూర్వీకుల సద్గతికోసం పితృ తర్పణాలు, శ్రాద్ధం కొందరు విధిగా పాటిస్తారు. కొరవులు మండించి ఆకాశం వైపు చూపించడం, దీపాలు వెలిగించడం ద్వారా పితరులకు ఉత్తమ లోకప్రాప్తి కలగాలని కోరుకోవడం సంప్రదాయం. ఈ దీపపర్వం అటు పితృదేవతలకీ, ఇటు దేవతలకీ కూడా సంబంధించింది. ప్రాతఃకాలంలో అభ్యంగం, మధ్యాహ్నం పితృతర్పణాలు, సాయంకాలం దీపాలు వెలిగించడం, లక్ష్మీదేవిని పూజించడం ఈ పండుగ విధులుగా ధార్మికగ్రంథాలు వివరించాయి.

దీపావళి వేడుకలను యముడికి సంబంధించినవిగా కొన్ని శాస్త్రాలు వర్ణించాయి. జీవుల ధర్మాధర్మాలకు తగిన ఫలాలను ప్రసాదించే విశ్వనియామకశక్తియే 'యమ' అని చెప్పాయి. నియంత్రించి, నిగ్రహించి, నియమించే దేవత అని 'యమ' శబ్దానికి అర్థం. పాపఫలంగా కలిగే దుఃఖమే నరకం. పవిత్ర కర్మలతో ఆరాధించేవారిని అనుగ్రహించే ఈశ్వరశక్తి స్వరూపాన్నే యముడిగా కొలిచి, యమనామాలతో తర్పణాలను ఇస్తారు. యమ, వైవస్వత, ధర్మరాజు, కాలస్వరూప... మొదలైన యమనామాల స్మరణ అకాల మృత్యువు, దుఃఖాల నుంచి విముక్తి కలిగిస్తుందని శాస్త్రోక్తి. నరకచతుర్దశి రాత్రిని 'కాళరాత్రి'గా, దీపావళి అమావాస్య నాటి రాత్రిని 'మహారాత్రి'గా శాక్తేయశాస్త్రాలు అభివర్ణించాయి. కొన్ని ప్రాంతాలలో కాళిని ఆరాధిస్తారు. ఈ రోజు ఏ మనోభావాలతో ఉంటారో రానున్న సంవత్సరమంతా అలాగే ఉంటారని కొందరి నమ్మకం. అందుకే ప్రయత్నపూర్వకంగానైనా సంతోషంగా, పరస్పర స్నేహభావాలతో పండుగ జరుపుకొంటారు. దక్షిణ దిక్పాలకుడైన యముడి ఆరాధన తరవాత, దీపావళి రాత్రి ప్రారంభంలో దీపలక్ష్మినీ, ధనలక్ష్మినీ పూజించి, ఉత్తర దిక్పాలకుడైన కుబేరుణ్ని ఆరాధించడం కొన్నిచోట్ల పద్ధతి. బహుళ (ధన) త్రయోదశి నుంచి దీన్ని ధనసంబంధ పర్వంగా పేర్కొంటారు.

దేవతలు కాంతిశరీరులు. 'దేవ' శబ్దానికి 'ప్రకాశించువారు' అని కూడా అర్థం. అందుకే దీపాల ద్వారా దివ్యశక్తులను ఆహ్వానించి, ఆవహింపజేస్తారు. దారిద్ర్యాన్ని, దుఃఖాన్ని తొలగించడానికి సంకేతంగా బాణసంచా కాలుస్తారు. దీపకాంతితో ఒక దివ్యభావం, పూర్వీకులతో అనుబంధం, దేవతల ప్రసన్నత, బంధుమిత్రాదులతో సామాజికోత్సాహం... ఈ పండుగలో కనబడే మంచి విషయాలు. దీపావళికి 'బలి రాజ్యం' అని కూడా పేరుంది. తన సంపదనంతటినీ గ్రహించడానికి నారాయణుడే వామనుడై వచ్చాడని తెలిసి కూడా, మాట తప్పని దానశీలి, విష్ణుభక్తుడు బలిచక్రవర్తి. సత్యానికి, నిబద్ధతకి, భక్తికి భగవానుడి దయ ఉంటుందని భాగవతాదులు చెబుతున్నాయి. పరిశుభ్రమైన ఇళ్లలో దేవతలు నెలకొని అనుగ్రహిస్తారనే భావనతో దీపావళి జరుపుకోవాలి. వీధిగుమ్మాన్ని పసుపుకుంకుమలతో, మామిడితోరణాలతో మంగళకరంగా తీర్చిదిద్ది- దానికి సమీపంలో దీపాలను వెలిగించాలి. దీపం జ్ఞానానికీ, ఆనందానికీ, దివ్యత్వానికి సంకేతం. జ్ఞానానందాల దివ్యత్వాన్ని ఉపాసించి, ఆ దివ్యశక్తి కృపను పొందే అవకాశమే దీపావళి పండుగ.

**లక్ష్మీపూజలు**

దీపావళి రోజు సిరిసంపదలకు చిహ్నమైన లక్ష్మీదేవిని పూజిస్తారు. చీకట్లు అలుముకుంటుండగా.. ప్రతి ఇంటా దుకాణాల్లో లక్ష్మీ గణపతి పూజ మొదలుపెడతారు. భోగభాగ్యాలను ప్రసాదించుమని వేడుకుంటారు. అటుపై పటాకులు కాల్చుతారు. దాంతో అప్పటి వరకు అంధకారం అలుముకున్న ఆకాశంలో దివ్య కాంతులు పూస్తాయి. చూసే అందరి మనస్సులూ ఆనందడోలికల్లో తేలియాడుతాయి.

**మార్కెట్లలో సందడి**

మార్కెట్లలో దీపావళి సందడి నెలకొన్నది. . పండుగ మార్కెట్లు రద్దీగా మారాయి. పండగకు కావలసిన పూలు, గుమ్మడికాయలు, మిఠాయిలు తదితర సామగ్రి కొనుగోలు చేశారు. ఇళ్లలో, వ్యాపార, వాణిజ్య కేంద్రాల్లో లక్ష్మీ పూజలకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఇళ్లను, వ్యాపార సంస్థలను పూలు, విద్యుద్దీపాలతో అందంగా అలంకరిస్తున్నారు. మహారాష్ట్ర, గుజరాత్ తదితర రాష్ట్రాల నుంచి అందమైన ఆకృతుల్లో తయారుచేసిన దీపాలను దిగుమతి చేసుకొని విక్రయిస్తున్నారు. మరోవైపు పండుగ సందర్భంగా పూలు, పటాకుల ధరలు అమాంతం పెరిగాయి.

## 'జూబ్లీహిల్స్'లో ఓట్లు చీల్చేందుకే బీఆర్ఎస్ ఈ ఎత్తుగడ వేసింది

హైదరాబాద్ పెన్ పవర్:జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మాటల యుద్ధం మరింత ముదిరింది. విపక్షాలపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో స్పందించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ కుట్ర రాజకీయాలకు పాల్పడుతోందని, జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరగబోయే ఉప ఎన్నికలో బీజేపీతో ఆ పార్టీ లోపాయికారీ ఒప్పందం చేసుకుందని తీవ్ర ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ ఓట్లను చీల్చేందుకే బీఆర్ఎస్ ఈ ఎత్తుగడ వేస్తోందని ఆయన విమర్శించారు.ఆదివారం చారిత్రక చార్మినార్ వద్ద జరిగిన రాజీవ్ గాంధీ సద్భావనా యాత్ర స్మారక సభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లోనూ బీజేపీతో బీఆర్ఎస్ రహస్య ఒప్పందం చేసుకుందని ఆయన ఆరోపించారు. ఆ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓట్లు 21 శాతం బీజేపీకి బదిలీ కావడమే వారి కుట్ర రాజకీయాలకు నిదర్శనమని అన్నారు. "ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కూడా బీఆర్ఎస్ అదే రాజకీయ వ్యూహాన్ని అనుసరిస్తోంది" అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఈ రెండు పార్టీల మధ్య పొత్తు రాజకీయాలు కొనసాగుతాయని ఆయన జోస్యం చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓట్లను చీల్చేందుకు బీఆర్ఎస్ చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, రాజకీయాల్లో యువత కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల కనీస వయసును 21 ఏళ్లకు తగ్గించేలా రాజ్యాంగ సవరణ చేయాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఓటు హక్కు వయసును 18 ఏళ్లకు తగ్గించి దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్య స్ఫూర్తిని బలోపేతం చేశారని గుర్తుచేశారు. దేశ సమగ్రతను కాపాడేందుకు రాజీవ్ గాంధీ చార్మినార్ నుంచి ప్రారంభించిన సద్భావన యాత్ర స్ఫూర్తిని కొనసాగించడానికే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

అనంతరం, కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ కేంద్ర మంత్రి సల్మాన్ ఖుర్షీద్‌కు రాజీవ్ గాంధీ సద్భావన పురస్కారాన్ని సీఎం ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీ వి. హనుమంతరావు, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ తదితర నేతలు పాల్గొన్నారు.

## హైదరాబాద్ మెట్రోలో కలకలం.. ప్రయాణికుడి బ్యాగులో బుల్లెట్!

- హైదరాబాద్ మెట్రోలో ప్రయాణికుడి వద్ద బుల్లెట్ లభ్యం
- మూసాపేట స్టేషన్‌లో బ్యాగ్ స్కానింగ్‌లో గుర్తించిన సిబ్బంది
- బీహార్‌కు చెందిన మహ్మద్ అనే యువకుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు
- యువకుడిపై కేసు నమోదు చేసి విచారణ
- గత నెలలో ఇదే స్టేషన్‌లో కత్తిపోట్ల ఘటన



హైదరాబాద్ పెన్ పవర్: హైదరాబాద్ నగరంలోని అత్యంత రద్దీగా ఉండే మూసాపేట మెట్రో స్టేషన్‌లో ఓ ప్రయాణికుడి వద్ద బుల్లెట్ లభ్యం కావడం తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటన శనివారం రాత్రి చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే, బీహార్‌కు చెందిన మహ్మద్ అనే యువకుడు ఇక్కడి ప్రగతినగర్‌లో నివసిస్తూ ఓ ఫ్యాబ్రికేషన్ యూనిట్‌లో పనిచేస్తున్నాడు. శనివారం రాత్రి మెట్రో రైలు ఎక్కేందుకు మూసాపేట స్టేషన్‌కు వచ్చాడు. ప్రవేశ ద్వారం వద్ద లగేజీ స్కానింగ్ కోసం తన బ్యాగును యంత్రంలో పెట్టగా, అందులో అనుమానాస్పద వస్తువు ఉన్నట్లు భద్రతా సిబ్బంది గుర్తించారు. వెంటనే అప్రమత్తమై బ్యాగును తనిఖీ చేయగా, అందులో 9 ఎంఎం బుల్లెట్ ఒకటి బయటపడింది.దీంతో షాక్‌కు గురైన భద్రతా సిబ్బంది వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించి, మహ్మద్‌ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం మెట్రో అధికారుల ఫిర్యాదు మేరకు కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు. ఆ బుల్లెట్ యువకుడి వద్దకు ఎలా వచ్చిందనే కోణంలో పోలీసులు అతడిని విచారిస్తున్నారు.కాగా, గత నెలలో ఇదే మూసాపేట మెట్రో స్టేషన్‌లో ఓ యువతిపై ఆమె ప్రియుడు బ్లేడుతో దాడి చేసి గాయపరిచిన ఘటన జరిగిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఏకంగా ప్రయాణికుడి వద్ద బుల్లెట్ దొరకడంతో మెట్రో స్టేషన్లలో భద్రతా ఏర్పాట్లపై ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## చీకటిని పారద్రోలే వెలుగుల పండుగ దీపావళి..



హైదరాబాద్ పెన్ పవర్:చీకటిని పారద్రోలే వెలుగుల పండుగ దీపావళి అని.. దీపాల కాంతులవలె తెలంగాణలోని ప్రతి ఇంటా వెలుగులు నిండాలని ఆకాంక్షిస్తూ దీపావళి పండుగ సందర్భంగా కోదాడ ప్రజలందరికీ కోదాడ మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటామన్నారు. చీకటిని పారద్రోలే వెలుగుల పండుగతో తెలంగాణ లోనూ చీకట్లు తొలగి మళ్లీ అభివృద్ధితో వెల్లివిరియాలన్నారు. అగ్ని కొలువైన దీపాల వెలుగులు మనలో అజ్ఞానాంధకారాన్ని తొలగించి, చైతన్యాన్ని రగిలించాలన్నారు. అలాగే బాణసంచా పేల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని.. చిన్నపిల్లలను బాణాసంచాకు దూరంగా ఉంచాలని సూచించారు.

# గుండెను కాపాడుకునేందుకు లాంగ్ వాక్ అవసరం లేదు.. ఈ సింపుల్ వ్యాయామం చాలు.. మీరూ ట్రై చేయండి !



**హైదరాబాద్ పెన్ పవర్:**సిటీ లైఫ్ లో గుండె జబ్బుల బారిన పడుతున్నవాళ్లు.. ఒబేసిటీ సమస్యలతో ఇబ్బందులు పడుతున్న వాళ్లు పెరిగిపోతున్నారు. అందుకు తీసుకునే ఆహారంతో పాటు చేస్తున్న జాబ్.. అలవాట్లే కారణం. డెస్కులలో గంటల తరబడి కూర్చుని జాబ్ చేసేవాళ్లు.. ఇంట్లో టీవీ, మొబైల్ చూస్తూ చాలా సేపు కూర్చుని ఉండే వాళ్లకు ఈ రిస్క్ మరింతగా ఉంటుందని ఇప్పటికే ఎన్నో స్టడీస్ వెల్లడించాయి. ప్రతిరోజూ ఉదయం లేదా సాయంత్రం లాంగ్ వాక్ చేస్తే సరిపోతుందిలే అని చాలా మంది భావిస్తుంటారు. కొందరు డాక్టర్లు కూడా అలాంటి సజెషన్స్ చేస్తుండటంతో మార్నింగ్ లేదా ఈవినింగ్ వాక్ చేసి.. హమ్మయ్య నా హార్ట్ సేఫ్ అనుకునేలా రిలాక్స్ అవుతుంటారు. కానీ లాంగ్ వాక్ చేసినా కూడా గ్యారెంటీ ఇవ్వలేమని అపోలో హాస్పిటల్ న్యూరాలజిస్ట్ డాక్టర్ సుధీర్ కుమార్ అంటున్నారు. గుండెను కాపాడుకునేందుకు గేమ్ ఛేంజర్ లాంటి ఒక చిన్న ఎక్సర్సైజ్ చేస్తే సరిపోతుందని ఆయన తెలిపారు. కూర్చున్న దగ్గరే.. చైర్స్ పక్కనే సింపుల్ ఎక్సర్సైజ్ చేసి గుండెకు కావాల్సినంత బలం, ఒబేసిటీ తగ్గించుకునే శక్తిని పొందవచ్చునని తెలిపారు. ఆ ఎక్సర్సైజ్ ఏంటంటే.. స్క్వాట్స్.. అంటే కూర్చుని లేచి నిలబడే సింపుల్ ఎక్సర్సైజ్. ఉద్యోగం పూర్తైన తర్వాత లాంగ్ వర్కౌట్ చేసేకంటే.. మధ్య మధ్యలో ఇది చేస్తే బ్లడ్ షుగర్ కంట్రోల్ చేసుకోవడమే కాకుండా.. గుండెను పదిలపర్చుకోవచ్చునని చెప్తున్నారు. డెస్క్ జాబ్ చేసేవాళ్లు లేదా ఎక్కువ సేపు కూర్చుని ఉండేవాళ్లు.. ప్రతి 45 నిమిషాలకు పది (10) స్క్వాట్స్ చేయాలని ఎక్స్ లో పోస్ట్ చేశారు. ఇలా చేయడం వలన 30 నిమిషాలు నడిచిన దానికంటే ఎఫెక్టివ్ గా బ్లడ్ షుగర్ కంట్రోల్ అవుతున్నట్లు తెలిపారు. చాలా సేపు కూర్చుని ఉండే వారిలో ఒబేసిటీ, డయాబెటిస్, గుండె జబ్బులు పెరిగే అవకాశం ఉందని.. అందుకోసం ఈ ఎక్సర్సైజ్ చేయాలని సూచించారు. ఎక్కువ సేపు కూర్చుని పనిచేసే వారు ప్రతి 45 నిమిషాలకు స్క్వాట్స్ లేదా మూడు నిమిషాలు వాకింగ్ చేస్తే బాడీ యాక్టివ్ గా ఉంటుందని.. మెటబాలిజం సరిగ్గా పనిచేస్తుందని తెలిపారు. పొద్దున్నో సాయంత్రమో చేసే కసరత్తుల వలన అనుకున్నంత ఫలితం ఉండదని తెలిపారు. అయితే డెస్క్ జాబ్ లో పనిచేసే వారికి ప్రతి 45 నిమిషాలకు వాకింగ్ వెళ్లే వెసులు బాటు అన్ని ఆఫీసులల్లో ఉండకపోవచ్చు. అలాంటి సిచువేషన్ లో ఓ పది స్క్వాట్స్ కొట్టండి. మీ గుండెను ఆరోగ్యంగా ఉంచుకోండి.

## పరివ్రన యశోద ఫౌండేషన్ సేవా సమితి ఆధ్వర్యం లో వృద్ధులు, వికలాంగులు, పేదలకు బియ్యం పంపిణీ.




**హైదరాబాద్ పెన్ పవర్:**విశ్రాంత ఉద్యోగులు డి.సుబ్బరాజు ఆర్థిక సహకారం అందించి, కార్యక్రమానికి అధ్యక్షత వహించినారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వృద్ధులకు బియ్యం పంపిణీ చేయడం అభినందయమన్నారు. దాతలు ముందుకు వచ్చి ఎక్కువ కార్యక్రమాలు నిర్వహించేందుకు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యశాఖ విశ్రాంత ఉద్యోగి సుబ్బ రాజు, వి. సుబ్బరాజు సబ్ డిఆర్వో, డి. రామచంద్ర రాజు కాంట్రాక్టర్, బి. వెంకటేశ్వర రావు సాయి సమితి, జి. రామరాజు, ఆర్టిసి రిటైర్డ్ ఉద్యోగి, జివిఎల్వీ ప్రసాదరావు యం.డి.వో. సెక్షన్, జి. భూషణావు అధ్యక్షులు టిఎస్ఆర్ఎ, జి.వెంకటేశ్వర్లు (జీవా)తో పాటు సంస్థ అధ్యక్షులు కొమ్మగిరి వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు రాయల రాము, బర్ల జాన్ కుమార్, సుజాత, కొమ్మగిరి నిహాల్ తదితరులు పాల్గొన్నారు.

# కూరలో వయాగ్రా టాబ్లెట్లు.. మద్యంలో బీపీ మాత్రలు కలిపి భర్త హత్య

**కరీంనగర్ లో ఓ మహిళ కిరాతకం**

**చెడు అలవాట్లకు బానిసైన మహిళ**

**స్నేహితులతో కలిసి భర్తను తుదముట్టించిన భార్య**





**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రేమించి పెళ్లి చేసుకున్న ఓ మహిళ చెడు అలవాట్లకు బానిసైంది.. భర్తతో విభేదాలతో విసిగిపోయి స్నేహితులతో కలిసి పక్కా ప్లాన్ తో భర్తను తుదముట్టించింది. స్నేహితుల సలహాతో కూరలో వయాగ్రా మాత్రలు కలిపి భర్తకు పెట్టింది. కూర వదిలేయడంతో మద్యంలో బీపీ మాత్రలు కలిపి తాగించింది. అపస్మారక స్థితిలోకి వెళ్లిన భర్తను చీరతో ఉరేసి చంపేసింది. కరీంనగర్ లోని సప్తగిరి కాలనీలో చోటుచేసుకుందీ ఘోరం. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..

సప్తగిరి కాలనీలో కత్తి సురేశ్, మౌనిక నివాసం ఉంటున్నారు. పదేళ్ళ క్రితం ప్రేమించి పెళ్ళి చేసుకున్న ఈ జంటకు ఇద్దరూ పిల్లలు ఉన్నారు. సురేశ్ టాక్సీ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. ఇటీవల మౌనిక చెడు అలవాట్లకి బానిసగా మారింది. దీంతో భార్యాభర్తల మధ్య తరుచూ గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే సురేశ్ ను హత్య చేయాలని మౌనిక ప్లాన్ చేసింది. తన బంధువు అరిగే శ్రీజకు తన ప్లాన్ చెప్పి సాయం కోరింది. శ్రీజ మెడికల్ ఏజెన్సీ యజమాని పోతు శివకృష్ణ, మరో స్నేహితురాలు సంధ్యను మౌనికకు పరిచయం చేసింది. వీరంతా కలిసి సురేశ్ హత్యకు ప్రణాళిక రూపొందించారు.

**కూరలో వయాగ్రా మాత్రలు కలిపి..**

శివకృష్ణ సూచనలతో కూరలో వయాగ్రా మాత్రలు కలిపిన మౌనిక.. ఆ కూరను తన భర్త సురేశ్ కు వడ్డించింది. అయితే, కూర వాసన రావడంతో సురేశ్ తినకుండా వదిలేశాడు. దీంతో మౌనిక ప్లాన్ ఫెయిలైంది. తర్వాత, బీపీ మాత్రలను మద్యంలో కలిపి సురేశ్ కు ఇచ్చింది. ఈసారి సురేశ్ తప్పించుకోలేకపోయాడు. ఆ మద్యం తాగి సురేశ్ స్పృహ కోల్పోగా.. మౌనిక తన పాత చీరతో కిటికీ గ్రిల్ కు ఉరేసి సురేశ్ ను చంపేసింది.

**ఆసుపత్రికి తీసుకెళ్లి నాటకం..**

ఈ హత్యని కప్పి పుచ్చేందుకు మౌనిక వెంటనే సురేశ్ తల్లిదండ్రులకు ఫోన్ చేసింది. సురేశ్ అనారోగ్యం పాలయ్యాడని చెప్పి ఆసుపత్రికి తీసుకువెళ్లి చికిత్స చేయిస్తున్నట్లు తెలిపింది. అప్పటికే సురేశ్ మరణించాడని వైద్యులు నిర్ధారించడంతో

సాధారణ మరణంగా నమ్మించేందుకు మౌనిక ప్రయత్నించింది. పోలీస్ కేసు పెడితే ఇన్సూరెన్స్ డబ్బు వస్తుందని బంధువులు చెప్పడంతో సురేశ్ తల్లిదండ్రులు టూటౌన్ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు మౌనిక ప్రవర్తనపై అనుమానంతో గట్టిగా ప్రశ్నించగా హత్య విషయం బయటపడింది. దీంతో మౌనికతో పాటు శ్రీజ, శివకృష్ణ, అజయ్, సంధ్య దేవదాసులని అరెస్టు చేసి రిమాండ్ కు పంపించారు.

# సాక్షి ఎడిటర్, జర్నలిస్టులపై కేసులు తక్షణమే ఎత్తివేయాలి

**టీజేయు జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ షానూర్ డిమాండ్**



**హైదరాబాద్ పెన్ పవర్:**‘సాక్షి’ దినపత్రిక ఎడిటర్ ధనుంజయ రెడ్డి, ఇతర జర్నలిస్టులపై నమోదు చేసిన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ (టీజేయు) యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు, జనతా టీవీ స్టాఫ్ రిపోర్టర్ మొహమ్మద్ షానూర్ డిమాండ్ చేశారు.ఆదివారం జిల్లా కేంద్రంలో మీడియా సమావేశం నిర్వహించిన ఆయన మాట్లాడుతూ, “వార్త రాయడం జర్నలిస్టు ప్రాథమిక బాధ్యత. వార్తలో పేర్కొన్న అంశాలపై దర్యాప్తు చేసి నిజానిజాలు తెలుసుకోవాలి కానీ, జర్నలిస్టులపై కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం” అని పేర్కొన్నారు.జర్నలిస్టులపై ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ప్రభుత్వము తగిన చర్యలు తీసుకోవాలని, మీడియాకు రక్షణ కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో టీజేయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ ఖాజా పసియుద్దిన్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షుడు మొహమ్మద్ ఖదీర్, కార్యవర్గ సభ్యుడు మొహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ బై ఎలక్షన్స్ కోర్డినేటర్ గా భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ చైర్మన్ మహమ్మద్ ఖాన్ నియామకం.



**హైదరాబాద్ పెన్ పవర్:**హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో జరగబోయే ఉప ఎన్నికకు వెంగళరావు నగర్ 99వ డివిజన్ కు కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ సెల్ చైర్మన్ మహమ్మద్ ఖాన్ ను నియమించారు. ఏఐసీసీ మైనార్టీ సెల్ చైర్మన్ ఎంపీ ఇమ్రాన్ ప్రతాప్ ఘరీ ఆదేశానుసారం కాంగ్రెస్ మైనారిటీ డిపార్ట్మెంట్ నేషనల్ కోర్డినేటర్ తెలంగాణ ఇంచార్జ్ షేకిల్ నవాజ్ నియమించారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నీ ఏడు డివిజన్స్ గా విభజించి ఇందులో భాగంగా ఒక డివిజన్ 99 వ వెంగల్ రావు నగర్ నాయకులతో ప్రచారం చేసే విధంగా ముస్లిం మైనారిటీ లు అధికంగా ఉన్న డివిజన్స్ కు, అక్కడి స్థానిక ముస్లింస్ నాయకుల కోర్డినేటర్, ఒబ్జర్వర్ గా ప్రచారం బాధ్యత అప్పగిచడం జరిగిందనీ, నాపై నమ్మకంతో జూబ్లీహిల్స్ ఎలక్షన్స్ ప్రచార బాధ్యత కోర్డినేటర్ %ఒ% ఒబ్జర్వర్ నియమించినదుకు ఇమ్రాన్ ప్రతాప్ ఘరీ ఇంచార్జ్ షేకిల్, నవాజ్, టిపిసిసి ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్, డిసిసి ప్రెసిడెంట్ పొదెం వీరయ్య పేరు నిలుచే విధంగా ప్రచారం చేసి, బాధ్యత అప్పగించిన 99 డివిజన్ వెంగళరావు నగర్ లో మెజారిటీ వచ్చేవిధం కృషి చేస్తానని మహమ్మద్ ఖాన్ తెలిపారు.

## ప్రజల జీవితాల్లో దీపావళి వెలుగులు నింపాలి.

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రజల జీవితాల్లో దీపావళి పండుగ కోటి కాంతులు నింపాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకాంక్షించారు. చీకటి మీద వెలుగు, చెడు మీద మంచి, దుష్ట శక్తుల మీద దైవశక్తి సాధించిన విజయానికి దీపావళి ప్రతీక అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా ప్రజలందరికీ హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

పండుగను కుటుంబ సభ్యులతో సంతోషభరితంగా, ఆనందోత్సవాలతో జరుపుకోవాలని సూచించారు. టపాసులు కాల్చేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా చిన్నపిల్లలు బాణాసంచా కాల్చేటప్పుడు తల్లిదండ్రులు తప్పనిసరిగా పర్యవేక్షణ చేయాలని ఆయన సూచించారు. సురక్షితమైన పద్ధతుల్లో పండుగను జరుపుకోవడంతోపాటు ప్రమాదాలను నివారించుకోవాలని, పర్యావరణానికి హాని కలిగించే టపాసులు ఉపయోగించకుండా హరితదీపావళి జరుపుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

# కొత్త కాలనీలో నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి అపూర్వ స్పందన..

### లైన్స్ క్లబ్ మరియు వికాస తరంగిణి వారికి ధన్యవాదాలు తెలిపిన సిపిఎం.



**హైదరాబాద్ పెన్ పవర్:**అశోక్ నగర్ కొత్త కాలనీలో ఆదివారం లైన్స్ క్లబ్ భద్రాచలం వికాస తరంగణి సంయుక్తంగా నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా ముగిసిందని నిరుపేదలు రోజువారి కూలీలు అధికంగా నివాసముండే కొత్త కాలనీలో ఇటువంటి ఉచిత మేఘ వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీ యమని లైన్స్ క్లబ్ వికాస తరంగిణి భద్రాచలం శాఖలకు సిపిఐఎం పట్టణ కమిటీ నుండి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నామని ఆ పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రం శెట్టి వెంకట రామారావు తెలిపారు. వైద్య శిబిరం ముగిసిన అనంతరం వెంకట రామారావు మాట్లాడుతూ డాక్టర్ పిన్నింటి రాజశేఖర్ డాక్టర్ అక్కినేని లోకేష్ డాక్టర్ శ్రీ క్రాంతి, డాక్టర్ తేజశ్రీ లు కొత్త కాలనీ మించిన ఉచిత మెగా వైద్య శిబిరంలో పాల్గొని ఈ ప్రాంత ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి నాణ్యమైన మందులను సైతం అందించారని అన్నారు. ఎన్నో సేవా కార్యక్రమాలతో దినదిన అభివృద్ధి అవుతున్న లైన్స్ క్లబ్ భద్రాచలం మారుమూల కాలనీలలో వైద్య శిబిరాలు నిర్వహించడం ఎంతో ఉపయోగకరమని వెంకట రామారావు అన్నారు. గతంలో సైతం వరదల సమయంలో నిర్వాసితులకు లంగ్స్ క్లబ్ భద్రాచలం అండగా నిలిచి నిత్యవసర వస్తువులను అందించిందని గుర్తు చేశారు. గత సంప్రదాయాలను కొనసాగిస్తూ మారుమూల ఏజెన్సీ గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్న లైన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పిన్నింటి కమల సిద్ధారెడ్డి ట్రెజరర్ ఎడ్లపల్లి రామారావు తోపాటు తదితర సభ్యులకు సిపిఐ ఎం పార్టీ తరపున ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నామని భవిష్యత్తులో లైన్స్ క్లబ్ చేసే ప్రతి కార్యక్రమానికి సిపిఐఎం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పారేలి సంతోష్ కుమార్ జోన్ కన్వీనర్ చాట శ్రీనివాసరావు శాఖ కార్యదర్శి గోవర్ధన ఝాన్సీ ఎర్రంశెట్టి పూర్ణిమ సిహెచ్ రమణ డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి దారిశెట్టి సతీష్ బాబు తదితరులు పాల్గొని లైన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం అభినందించారు

# బాల్యమిత్రుని దశదిశకర్మకు స్నేహితుల ఆర్థిక సహాయం



**హైదరాబాద్ పెన్ పవర్:**చిన్ననాటి స్నేహితుడు మా ప్రియ మిత్రుడు మరణించడం మాకు త్రివంగ కలసి వేసింది ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు మేమంతా కలిసి చదువుకున్నాం వివరాల ప్రకారం చేగుంట మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన ఎరుకలి ప్రవీణ్, అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నడు మా స్నేహితుడైన ప్రవీణ్, అందరితో కలిసి మెలిసి ఉంటూ ఆటపాటల్లో చురుకుగా పాల్గొనే వాడు, మా స్నేహితుని మరణం మాకెంతో బాధాకరం,

స్నేహితుని దశదిశ కర్మకు, స్నేహితులు మా వంతు సహాయం 4500 రూ, ఆర్థిక సహాయం అందజేశారు, ఈ కార్యక్రమంలో, ఎం శ్రీకాంత్, జి యాదగిరి,వై సిద్ధిరాములు, కే నర్సింలు, వై మహేష్,కొండి మమత, నవనీత, వై మమత, వై లావణ్య, పాల్గొన్నారు

# పాల్వంచలో ఆదివారం జరిగిన పలు శుభకార్యాల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

**హైదరాబాద్ పెన్ పవర్:**పాల్వంచలో ఆదివారం జరిగిన పలు శుభకార్యాల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఎస్ కే టి గ్రూప్స్ డైరెక్టర్ మణుగూరు వాస్తవ్యులు దోసపాటి వెంకటేశ్వరరావు లక్ష్మీ దంపతుల కుమారుడు దోసపాటి కళ్యాణ్ కల్కి, మనీషా ల వివాహ రిసెప్షన్ పాల్వంచ సుగుణ గార్డెన్స్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్వాల పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.



పాత పాల్వంచకు చెందిన మహమ్మద్ హబీబ్ (లేటు) కుమార్తె వివాహము లండన్ లో ఉంటున్న ములుగు జిల్లా నివాసితో పాల్వంచ షాది ఖానా లో జరిగింది. ఈ కార్యక్రమంలో లికొత్వాల పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. షాది ముబారక్ తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు మహిపతి రామలింగం, పైడిపల్లి మహేష్,ఉండేటి శాంతి వర్ధన్,సందు ప్రభాకర్,ఎస్కె రహమాన్,ఎండి షబ్బీర్,ఎండి కుర్షీద్,ఎండి రఫీ,కాజామియా తదితరులు పాల్గొన్నారు.

# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**హైదరాబాద్ పెన్ పవర్:** అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణంలో ఎక్కడా రాజీ ఉండకూడదు అని అధికారులు, గుత్తేదారులకు స్పష్టమైన సూచనలు ఇచ్చారు. స్కూల్ నిర్మాణ పనులను పునాది దగ్గరుండి పరిశీలించిన డిప్యూటీ సీఎం కూలీలను పెంచి పనుల వేగం పెంచాలని ఆదేశాలు జారీ చేశారు. ఉపయోగించే మెటీరియల్ విషయంలోనూ నాణ్యతను కాపాడాలని సూచించారు. రహదారులు మరియు అనుసంధాన సౌకర్యాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. విద్య అనేది భవిష్యత్తు తరాలకు మనం అందించే అతిపెద్ద ఆస్తి. తెలంగాణ బిడ్డలకు ప్రపంచ స్థాయి విద్యను అందించాలనే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తోంది" అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు.

# ఆరూరు గ్రామంలో పిఎసిఎస్ సెంటరు వరి ధాన్య కేంద్రం ప్రారంభోత్సవ ంలో పాల్గొన డిసీసీ ఉపాధ్యక్షులు వాకిటీ అనంతరెడ్డి

**హైదరాబాద్ పెన్ పవర్:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని అరూరు గ్రామము పిఎసిఎస్ సెంటర్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో పాల్గొన్న డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.

రైతులు పండించిన వరి ధాన్యాన్ని మ్యాచర్ వచ్చే విధంగా చూసుకొని ఏ గ్రేడ్ ధరకు మాత్రమే అమ్ముకోవాలని దళారులను నమ్మి మోసపోవద్దని. రైతులు వరి ధాన్యాన్ని అమ్మిన 48 గంటల్లోపు బ్యాంక్ అకౌంట్లో డబ్బులు జమ అవుతాయని మార్కెట్లో ఏమైనా



ఇబ్బందులు ఏర్పడితే అగ్రికల్చర్ సిబ్బందికి మరియు పిఎసిఎస్ చైర్మన్ కు నేరుగా ఫోన్ చేసి మాట్లాడవచ్చని రైతులు వరి ధాన్యాన్ని.సరైన ధరకు అమ్మే ఆలోచనల్లో ఉండాలని మీడియా ద్వారా మాట్లాడినారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన పిఎసిఎస్ చైర్మన్ చిట్టేడి వెంకటరామిరెడ్డి.

## రైతులు ఏ గ్రేడు ధరకు అమ్ముకునే విధంగా ప్రయత్నం చేయాలి.



**హైదరాబాద్ పెన్ పవర్:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో ని అరూరు గ్రామము సెంటరు లో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఉన్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల(గ్రామాలు అరూరు, అప్పిరెడ్డిపల్లి, గంగాపురం, గురునాథ్, వెంకటాపురం, ముద్దాపురం, చిత్తాపురం, గోపరాజుపల్లి, మొగిలి పాక, వరి ధాన్యం కేంద్రాలను గౌరవ అధ్యక్షులు పిఎసిఎస్ చైర్మన్ చిట్టేడి వెంకట్రామిరెడ్డి, మరి పాలకవర్గం సిబ్బంది తో పాల్గొని అన్ని గ్రామాల వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభోత్సవం చేసినారు.మీడియాతో చైర్మన్ మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏ గ్రేడ్ ధరకు మాత్రమే వడ్లను అమ్ముకోవాలని. మార్కెట్లో ఏమైనా వసతులు లేని యెడల నాకు స్వయంగా ఫోన్ చేయవచ్చని అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ ద్వారా అన్ని నేను ఏర్పాటు చేపిస్తానని.రైతులు అధైర్య పడవద్దు అని మీడియా ద్వారా మాట్లాడినారు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు వ్యవసాయ శాఖ అధికారులు ప్రభుత్వ అధికారులు గ్రామ ప్రజలు రైతులు సెంటర్ ఇన్చార్జీలు పాల్గొన్నారు.

# యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసిన పబ్బు రాజు గౌడ్



**హైదరాబాద్ పెన్ పవర్:** మునుగోడు శాసన సభ్యులు కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ఏఐసీసీ ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష ఎంపికలో భాగంగా జిల్లాకి ఆబ్జర్వర్ గా విచ్చేసిన శరత్ రౌత్ ఏ ఐ సి సి పర్యవేక్షకులు ఒడిశా రాష్ట్ర మాజీ మంత్రివర్యులు , పీసీసీ కోఆర్డినేటర్లు సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రఘుమయిమరియు రంగనాథ్ లను కలిసి కోమటిరెడ్డి బ్రదర్స్ ఆశీస్సులతో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి దరఖాస్తును అందచేసిన మునుగోడు ఎన్నికల ఇంఛార్జి పబ్బు రాజు గౌడ్.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ %ఽ%బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు(చౌటుప్పల్ %ఽ% నారాయణ పురం) ఆకుల ఇంద్ర సేనారెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్ పాల్గొన్నారు.

# దీపావళి వెలుగులు.. మీ ఇంట ఆనందపు కాంతులను వెదజల్లాలని

జూలూరుపాడు సబ్ ఇన్స్పెక్టర్ బాధావత్ రవి

**హైదరాబాద్ పెన్ పవర్:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం దీపావళి పర్వదినాన దీపావళి ఎలుగులు మీ ఇంట ఆనందపు కాంతులను వెదజల్లాలని బ్రాహ్మణ బ్రాహ్మణసంచ కాల్చే సమయంలో ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరుకుంటూ..




దీపావళి పర్వదిన శుభాకాంక్షలు.. బాణాసంచా కాల్చే సమయంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని కోరుకుంటున్నాను..ఎస్సై బాదావత్ రవి..బాణాసంచాలు కాల్చే సమయంలో ముందుగా బకెట్ తో నీళ్ళు సిద్ధంగా ఉంచుకోవాలి. ఎందుకంటే కొన్ని సందర్భాల్లో మంటలు వ్యాపించినప్పుడు వాటిని ఆర్పేందుకు నీరు అవసరమౌతుంది. మండే పదార్థాలకు దూరంగా బాణాసంచా కాల్చాలి. బాణాసంచా కాల్చేటప్పుడు పిల్లలు దూరంగా ఉండేలా చూసుకోవాలి. టపాసులు కాల్చేవారు ధరించే దుస్తుల విషయంలో జాగ్రత్తలు పాటించాలి. సాధ్యమైనంత వరకు టీ షర్టులు, జీన్స్ వంటి దుస్తులు కాకుండా, వదులుగా ఉండే కాటన్ దుస్తులు వేసుకోవటం మంచిది. టపాసులు కాల్చే సమయంలో కళ్ళ అద్దాలు, పాదరక్షలు ధరించాలి. ఏమైనా గాయాలు అయితే వెంటనే సమీపంలోని వైద్యుల వద్దకు వెళ్ళి చికిత్స పొందాలి. ఒకరిని చూసి మరొకరు పోటీపడి బాణాసంచా కాల్చటం మంచిది కాదు. కొన్ని సందర్భాల్లో ఇలాంటివే ప్రమాదాలకు కారణంగా మారతాయి. మద్యం సేవించి అసలు బాణాసంచా కాల్చరాదు. దీపావళి పండుగను పిల్లలు, పెద్దలు, కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్ష...

## వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మార్కెట్ చైర్మన్ భీమా నాయక్.



**హైదరాబాద్ పెన్ పవర్:**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని పలు గ్రామాలు జాలుకాలువ, బుర్లగడ్డ,నెమలి కాలువ,లోతుకుంట, నర్సాయిగూడెం, వేములకొండ, దుప్పెల్లి,నరసాపురం, తుర్కపల్లి,ఎలివేర్తి,గ్రామాలలో ఈరోజు ఐకెపి ఓరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ చైర్మన్ భీమా నాయక్ మరియు అగ్రికల్చర్ సిబ్బంది అన్ని గ్రామాల మార్కెట్లో ఉన్న సిబ్బంది బి వి కే లు, బుక్ కీపర్లు, ఇన్చార్జీలు,కార్యదర్శులు, అధ్యక్షులు,రైతులు అధిక సంఖ్యలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఓపెనింగులో పాల్గొన్నారు. మీడియాతో మార్కెట్ చైర్మన్ భీమా నాయక్ మాట్లాడుతూ రైతు కష్టపడి పండించే వరి ధాన్యాన్ని అమ్ముకునే వారు ఏ గ్రేడ్ ధరకే మాత్రమే అమ్ముకునే ప్రయత్నం చేయాలని కోరినారు మార్కెట్లో ఏమైనా సమస్య ఉంటే రైతులు నేరుగా నాకు ఫోన్ చేయవచ్చు అని మాట్లాడినారు. కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో మండల నాయకులు పులి పలుపుల రాములు గౌడ్ రాచకొండ కృష్ణ మామిడి నరేందర్ రెడ్డి దైవదినం తుమ్మల శ్రీనివాస్ రైతుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పొద్దుటూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పుల్లయ్య ని కలిసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క బోనకల్లు మండలం లక్ష్మీపురం గ్రామం లో ఇంటిగ్రేటెడ్. రెసిడెన్షియల్ స్కూల్ పరిశీలించుటకు వెళు తున్న మార్గమధ్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెంట్యాల పుల్లయ్య నీ కలిసి పరామర్శించడం జరిగినది

## మమత హాస్పిటల్ చికిత్స పొందుతున్న భారతమ్మను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

**హైదరాబాద్ పెన్ పవర్:**అనారోగ్యంతో ఖమ్మం మమత హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న చిన్న మండవ. బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పర్చగాని ఏడు కొండలు తల్లి పర్చగాని భారతమ్మను పరామర్శించిన చిన్న మండవ భీఆర్ఎస్ నాయకులు మరీదు లక్ష్మీనారాయణ

# మండల పరిధిలో పలు గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మార్కెట్ చైర్మన్ భీమా నాయక్



**హైదరాబాద్ పెన్ పవర్:**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని పలు గ్రామాలు జాలుకాలువ, బుర్లగడ్డ,నెమలి కాలువ,లోతుకుంట, నర్సాయిగూడెం, వేములకొండ, దుప్పెల్లి,నరసాపురం,తుర్కపల్లి,ఎలివేర్తి,గ్రామాలలో ఈరోజు ఐకెపి ఓరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ చైర్మన్ భీమా నాయక్ మరియు అగ్రికల్చర్ సిబ్బంది అన్ని గ్రామాల మార్కెట్లో ఉన్న సిబ్బంది బి వి కే లు, బుక్ కీపర్లు, ఇన్చార్జీలు,కార్యదర్శులు, అధ్యక్షులు,రైతులు అధిక సంఖ్యలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఓపెనింగులో పాల్గొన్నారు. మీడియాతో మార్కెట్ చైర్మన్ భీమా నాయక్ మాట్లాడుతూ రైతు కష్టపడి పండించే వరి ధాన్యాన్ని అమ్ముకునే వారు ఏ గ్రేడ్ ధరకే మాత్రమే అమ్ముకునే ప్రయత్నం చేయాలని కోరినారు మార్కెట్లో ఏమైనా సమస్య ఉంటే రైతులు నేరుగా నాకు ఫోన్ చేయవచ్చు అని మాట్లాడినారు. కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో మండల నాయకులు పులి పలుపుల రాములు గౌడ్ రాచకొండ కృష్ణ మామిడి నరేందర్ రెడ్డి దైవదినం తుమ్మల శ్రీనివాస్ రైతుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ముగ్గురు మంత్రులుండి గిరిజన కార్మికుల జీతాలుతగ్గిస్తారా!





- **గిరిజన కార్మికుల నోటికాడ బువ్వ గుంటరా?**
- **మంత్రిని కలవకుండా గిరిజన వర్కర్ల అరెస్టులు**

**హైదరాబాద్ పెన్ పవర్:** ముగ్గురు మంత్రుల నుండి గిరిజన కార్మికుల జీతాలు తగ్గించడం పట్ల 38 రోజులుగా సమ్మె చేస్తున్న గిరిజన హాస్టల్ డైలీ వేజ్ మరియు ఔట్సోర్సింగ్ వర్కర్లు ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క గారిని కలిసి తమ గోడు వెల్లబోసుకునేందుకు ఖమ్మం చేరుకున్న వందలాది మంది గిరిజన హాస్టల్ వర్కర్లను పోలీసులు దౌర్జన్యపూరితంగా అరెస్టు చేశారు ఖమ్మం ఎన్ఎస్పి క్యాంపు నుంచి మంత్రుల క్యాంపు కార్యాలయాల వరకు ప్రదర్శనంగా వెళ్లేందుకు ప్రయత్నించిన హాస్టల్ వర్కర్లను పోలీసులు అడ్డుకొని అరెస్టులు చేశారు ఈ సందర్భంగా హాస్టల్ డైలీ వేజ్ మరియు ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జేఏసీ రాష్ట్ర నాయకులు కె.బ్రహ్మాచారి మాట్లాడుతూ జీతాలు తగ్గించి గిరిజన కార్మికుల నోటి కాడ బువ్వను ప్రభుత్వం గుంజుకుంటుందని విమర్శించారు 38 రోజులుగా సమ్మె చేస్తుంటే 20 సార్లు పైగా ఆర్థిక మంత్రికి వింత పత్రాలు ఇచ్చిన మంత్రి స్పందించకపోవడం బాధ్యత రాహిత్యానికి నిదర్శనమని పేర్కొన్నారు దళిత వర్గానికి చెందిన మంత్రి అయ్యుండి గిరిజన కార్మికులను అరెస్టులు చేయించడం దుర్మార్గమని పేర్కొన్నారు రాష్ట్రమంతా పాత పద్ధతులు జీతాలు చెల్లించి ఆర్థిక మంత్రి సహాయ ముగ్గురు మంత్రులు ప్రార్థించే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జీతాలు తగ్గించడం అన్యాయం కాదా అని ప్రశ్నించారు తగ్గించిన జీతాలను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు డైలీ వేసే వర్కర్లకు టైం స్కేల్ అమలు చేయాలని అప్పటివరకు జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు ఔట్సోర్సింగ్ వర్కర్లకు జీవో 60 ప్రకారం 15,600 జీతం ఇవ్వాలని డిమాండ్ చేశారు ఉట్నూరు ఎటునాగారం ఐటీడీఏ పరిధిలో 15,600 జీతం అవుట్సోర్సింగ్ వర్కర్లకు చెల్లిస్తుంటే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మాత్రం9200/- ఇచ్చి నోటికాడ బువ్వ గుంజుకోవటం అన్యాయం కాదా అని ప్రశ్నించారు.రోజుకి 16గంటలు పనిచేస్తున్న కార్మికుల పట్ల వివక్షత ప్రదర్శించటం అన్యాయం కాదా అని ప్రశ్నించారు.అరెస్టులు చేయటం ద్వారా సమ్మెను ఆపలేరని తెలిపారు.సమస్యలు పరిష్కారం అయ్యేవరకు సమ్మెకు కనసాగుతుందని అన్నారు 300మంది వర్కర్లను అరెస్టు చేసి వివిధ పోలీసు స్టేషన్లకు తరలించారు.ఈకార్యక్రమంలో సి ఐ టి యూ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు జెల్లా ఉపెందర్,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డా రవికుమార్ నాయకులు నాగేశ్వరావు,అనంతరాములు , లక్ష్మన్ ,మెహన్, కౌసల్య,నర్సింహావు, లక్ష్మి, శ్రీను, హీరాలాల్,ముత్తయ్య,మంగమ్మ, తిరుపతమ్మ,వందలాది మంది వర్కర్లు పాల్గొన్నారు

# సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం:పునుకొల్లు నీరజ



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాలకు సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని ఖమ్మం నగరపాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజతెలిపారు ఖమ్మం నగరం 30,34,35 డివిజన్ లలో ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ జరిగింది. పంపింగ్ వెల్ రోడ్డు అభినవ స్కూల్ దగ్గర నుండి ఇళ్ల పట్టాలు పంపిణీ కార్యక్రమం ప్రారంభమైంది. మేయర్ నీరజ ఇంటింటికి వెళ్లి ఇళ్లపట్టాలను పంపిణీ చేశారు రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరావు సూచన మేరకు ఇందిరమ్మ పట్టాల పంపిణీ జరిగింది. ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించి సొంతింటి కలను నెరవేర్చాలని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషి చేస్తున్నారని ఆమె తెలిపారు ఇందిరమ్మ ఇండ్లు పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఖమ్మం 3 టౌన్ ఏరియా కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్ ఓబిసి సేల్ అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్, కన్నన్ ప్రసన్న కృష్ణ, మాజీ వార్డ్ కౌన్సిలర్ బెడదాం సత్యనారాయణ, బొమ్మ ఉదయ్, ఆరేపల్లి శివ వాసంశెట్టి భరత్, చట్టు మంగా, బొమ్మగాని సైదులు, విజయ్, బాలిని శ్రీనివాస్, వెన్ను పండు, 36 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడెపు నాగరాజు చలపతిరావు, యస్ వి, దానాల వెంకటరమణ, పత్తికొండ శీను, యేసుబోయిన శ్రీశైలం కళింగ భద్రయ్య, యస్ కె హుస్సేన్,,రఘు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల జీవితంలో చీకటిని పారదోసేదే దీపావళి

సంఘ సేవకులు అయిత పరంజ్యోతి



**హైదరాబాద్ పెన్ పవర్:**చేగుంట మండల్ మరియు వివిధ గ్రామాల ప్రజలకు, ప్రముఖ సంఘాసేవకులు, మెదక్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు అయిత పరంజ్యోతి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దీపావళి అనగా చెడుపై సాధించిన విజయానికి ప్రతీకగా, చీకటిని పారదోలేదే, పండుగ దీపావళి, చేగుంట మండల, పట్టణ ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, ఈ పర్వదినాన్ని మండల ప్రజలు కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని, పిల్లలు పెద్దలు ముఖ్యంగా టపాకాయలు కాల్చే సమయంలో, తగు జాగ్రత్తలు తీసుకోవాలని, తల్లిదండ్రులను కోరారు, పట్టణ ప్రజల పైన లక్ష్మీదేవి, ఆశీస్సులు ఉండాలని, అందరికీ శుభం చేకూరాలని, సుఖసంతోషాలతో ఉండాలని వారు అన్నారు.

# సి పి యం పార్టీలోకి భారీగా చేరికలు...

**సమస్యలపై రాజీలేని పోరాటాలు చేసేది సి పి యం పార్టీ మాత్రమే... నున్నా నాగేశ్వరరావు**




**హైదరాబాద్ పెన్ పవర్:**ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో ఎన్నికలతో సంబంధం లేకుండా నిరంతరం ప్రజా పోరాటాలు నిర్వహించేది కేవలం సి పి యం పార్టీ మాత్రమే అని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. సరితా క్లీనిక్ సెంటర్ లో జరిగిన సభలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా పార్టీ 52 వ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ సభ నిర్వహించారు. ఆ ప్రాంతం నాయకులు పి సుభాష్ ఆధ్వర్యంలో 20 కుటుంబాలు సి పి యం పార్టీలోకి చేరారు. నాయకులు నున్నా నాగేశ్వరరావు, వై విక్రమ్, యర్రా శ్రీనువాసురావు వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈరోజు ఖమ్మం నగరం అభివృద్ధి వైపు పరుగులు తీయడానికి ఒక ప్రధానమైన కారణం ఆనాడు 35 సంవత్సరాలు పాటు మున్సిపల్ మాజీ చైర్మన్ చిర్రవూరి లక్ష్మినర్సయ్య పరిపాలన ప్రధాన కారణం అని గుర్తు చేశారు. ప్రణాళికాబద్ధంగా ఆనాడు ముందు చూపుతో సి పి యం పార్టీ మాజీ చైర్మన్ చిర్రవూరి లక్ష్మినర్సయ్య తీసుకున్న అభివృద్ధి కార్యక్రమాలే నేడు ఖమ్మం టౌన్ అభివృద్ధికి దోహదం చేశాయని తలిపారు. ఈరోజు కి మంచినీరు దానవాయిగూడెం స్టోరేజ్ నిర్వహణా చిర్రవూరి ఆలోచన అని పేర్కొన్నారు. నగరం అభివృద్ధి చెందుతుంది అని ముందు జాగ్రత్తలతో ఆనాడు చాలా ప్రాంతాల్లో 80 అడుగులు రహదారులు ఏర్పాటు చేశారని నేటికీ అవి ప్రధానమైన రహదారులు గా ఎంతో ఉపయోగకరంగా వున్నాయని తెలిపారు. ప్రజా సమస్యలపై నిరంతరం ఆందోళనలు నిర్వహించి నేడు అనేక సమస్యలు నగరంలో పరిష్కారం పార్టీ ఆధ్వర్యంలో జరిగాయి అని స్పష్టం చేశారు. ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, పెన్షన్ లు, ఆరు గ్యారంటీల అమలు, రహదారులు విస్తరణ, డ్రైనేజీ, నూతన బ్రిడ్జిలు ఏర్పాటు , వీధి లైట్లు, కోతులు, కుక్కలు తదితర ప్రజా సమస్యలపై నిరంతరం ప్రజల తరుపున పోరాటం పార్టీ ఆధ్వర్యంలో చేస్తున్నాము అని తెలిపారు. రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజల మధ్య వుండే సి పి యం పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే ఖమ్మం నగరం మరింతగా అభివృద్ధి వైపు ముందుకు వెళుతుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పి సుభాష్ ఆధ్వర్యంలో 20 కుటుంబాలు పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీనువాసురావు, జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్, టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, కార్పొరేటర్లు ఎల్లంపల్లి వెంకట్రావు, యర్రా గోపి, వన్ టౌన్ కార్యదర్శి యస్ కె నాగులు మీరా, యస్ కె చిన్న హుస్సేన్, డి వీరబాబు, రవీంద్ర, చిరంజీవి,మల్లికార్జున్ రెడ్డి,రాజ్ కుమార్, రాజ్ బీర్, విశాల్,సుమిత్, పోతురాజు భిక్షం సంధ్యా, నాగుల్ మిరా, సురేష్ నరేందర్,నల్లగిరి ఉపేందర్,ఎస్ కే సాదిక్,మౌలాలి,మహేష్,సైదా,నాగరాజ్,తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

**హైదరాబాద్ పెన్ పవర్:** దేవరకొండ నియోజకవర్గ ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ దీపావళి పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. భక్తి, శ్రద్ధలతో సుఖ-సంతోషాలతో ఇంటిల్లిపాది దీపావళి పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. అందరి బతుకుల్లో అలుముకున్న అజ్ఞానపు చీకట్లు వైదొలగాలని కోరారు. అందరి కుటుంబాల్లో దీపావళి దివ్య కాంతులు వెలగాలని కోరారు. మంచిపై చెడు సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటారని అన్నారు. ప్రతీ ఒక్కరూ ఆయుర్ ఆరోగ్యాలతో, సుఖ సంతోషాలతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అందరి కష్టాలు వైదొలగాలని కోరారు. దీపాన్ని పరబ్రహ్మ స్వరూపంగా, మనో వికాసానికి, ఆనందానికి, సద్గుణానికి నిదర్శనంగా భావిస్తారని అన్నారు. అందుకే, దీపావళి రోజున లక్ష్మీ దేవిని ఆరాధిస్తారని అన్నారు. దీపావళి అంటే దీపాల వరుస అని, దీన్ని రెండు రోజుల పాటు నిర్వహించుకుంటారని చెప్పారు. ఆశ్వయుజ అమావాస్య రోజున దీపావళి...ఆశ్వయుజ బహుళ చతుర్ధశిని నరక చతుర్ధశిగా నిర్వహించుకోవడం ఆనవాయితీగా మారిందన్నారు. ప్రతి శుభకార్యంలో ముందుగా జ్యోతిని వెలిగించి ప్రారంభిస్తారని ఆయన తెలిపారు.




# దీపావళి శుభాకాంక్షలు తెలియ చేసిన కాపు సీత లక్ష్మి దంపతులు..



**హైదరాబాద్ పెన్ పవర్:**ప్రజల జీవితాల్లో దీపావళి పండుగ కోటి కాంతులు నింపాలని చీకటి మీద వెలుగు, చెడు మీద మంచి, దుష్ట శక్తుల మీద దైవశక్తి సాధించిన విజయానికి దీపావళి ప్రతీక అని కొత్తగూడెం ప్రజలందరికీ హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు తెలియ చేసిన మాజీ మునిసిపల్ చైర్మన్ కాపు సీతాలక్ష్మి టీ బీ జి కె ఎస్ రాష్ట జనరల్ సెక్రటరీ కాపు క్రిష్ణ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండుగను కుటుంబ సభ్యులతో సంతోషభరితంగా, ఆనందోత్సవాల తో జరుపుకోవాలని సూచించారు. టపాసులు కాల్చేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా చిన్నపిల్లలు బాణాసంచా కాల్చేటప్పుడు తల్లిదండ్రులు తప్పనిసరిగా పర్యవేక్షణ చేయాలని సూచించారు. సురక్షితమైన పద్ధతుల్లో పండుగను జరుపుకోవడంతోపాటు ప్రమాదాలను నివారించుకోవాలని, పర్యావరణానికి హాని కలిగించే టపాసులు ఉపయోగించకుండా హరిత దీపావళి జరుపుకోవాలని దీపావళి శుభాకాంక్షలు తెలియ చేసిన కాపు సీత లక్ష్మి దంపతులు .